

## తుది దశకి చేరుకున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

జనగామ పట్టణానికి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

9 లో..


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 26-07-2025 పేజీలు : 9




- పెరిగిన ఎరువుల ధరలతో ఇబ్బందులు
- రూ. వంద నుంచి రూ.300 వరకు పెంపు
- వానాకాలం సీజన్‌లో భారమైన సాగు

# రైతులకు భారమే...

**మంచిర్యాల, జూలై 25:**

పెరిగిన ఎరువుల ధరలతో రైతన్న కుదేలవుతున్నారు. ఇప్పటికే సాగుభారం అధికంకాగా దానికి తోడు వివిధ రకాల ఎరువుల ధరలు కూడ పెరిగాయి. ఎరువుల రకాన్ని బట్టి 100 రూపాయల నుంచి గరిష్ఠంగా 300 రూపాయల వరకు ధరలు పెంచారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల కారణంగా వానాకాలం సీజన్‌లో పంటను సాగు చేసేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. ప్రస్తుతం ఎరువుల ధరలు పెరగడం వారికి భారంగా మారింది. డీఏపీ, యూరియా మినహా మిగితా అన్ని ఎరువుల ధరలు దాదాపుగా పెరిగాయి. జిల్లాలో వానాకాలం సాగుకింద మూడు లక్షల18వేల786 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. వాటిలో జీలుగ పంట 37,845 ఎకరాలు, వరి పంట లక్షా58వేల161ఎకరాలు, పత్తిపంట లక్షా58వేల753 ఎకరాలు, కందులు 1,054ఎకరాలు, మొక్కజొన్న పంట 531 ఎకరాలు, పెసలు 116 ఎకరాలు, మినుములు 69 ఎకరాలు, ఇతర పంటలు 250ఎకరాల్లో సాగవుతున్నాయి. వీటికి సంబంధించి ఎరువులు అవసరం ఉండగా వాటి రేట్లు పెరగడంతో రైతులు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో సాగైన వివిధ పంటలకు ఎరువులు వేసేందుకు మొత్తం 78,073 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. వానాకాలం సాగుకు సంబంధించి వివిధ పంటలకు దశలవారీగా ఎరువులు వినియోగించనుండగా ఆ మేరకు ఎప్పటికప్పుడు స్టాక్ అందుబాటులో ఉంచుతున్నారు. జిల్లాలోని 20 వ్యవసాయ ప్రాథమిక సంఘాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు ఎరువులు అందుతున్నాయి. జిల్లాలోని ప్రస్తుతం వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు యూరియా, డీఏపీ ఎరువులు వినియోగిస్తున్నారు.

## శరణు శరణు శివయ్య... శ్రావణమాసం కాళేశ్వర క్షేత్రానికి పోటెత్తిన

# భక్తజనం..!

- త్రివేణి సంఘమంలో పుణ్య స్థానాలు..!
- శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి విశిష్ట పూజలు..!
- మహిమాన్వితం శ్రీ కాళేశ్వర క్షేత్రం..!



**కాళేశ్వరం, ప్రజా జ్యోతి న్యూస్, జులై 25:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర క్షేత్రం లోని ఒకే పానపట్టంపై రెండు శివలింగాలుగా ప్రసిద్ధిగాంచిన మహా పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి పుణ్యక్షేత్రం నిత్యం భక్తుల తాకిడి ఈ క్షేత్రంలో ఉంటు. ఈ శ్రావణమాసం తొలి రోజు కావడంతో మరింత భక్తుల తాకిడి ఎక్కువైయింది ఈ శ్రావణ మాసం శివునికి మహా ప్రీతికరం కాబట్టి భక్తులు ముఖ్యంగా అభిషేకాలు.మహన్యాసాలు. రుద్రాభిషేకాలు. లక్ష పత్రి పూజలు. యజ్ఞలు నిర్వహిస్తారు.

మిగతా 6లో...



## బీసీలను మోసం చేస్తే


# ఊరుకునేది లేదు

- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ద్వంద నీతి సరికాదు
- ఢిల్లీ తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి కొండా సురేఖ

మిగతా 5లో...

## నల్లబెల్లి దేవేందర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి జులై 25 :**

గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన నల్లబెల్లి దేవేందర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి వారి వెంట పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు తదితరున్నారు.

## జాతీయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణగౌడ్

### అభినందిస్తున్న మండల ప్రజలు

**టేకుమట్ల జులై 25 ప్రజాజ్యోతి న్యూస్:**మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ళ రామకృష్ణగౌడ్ రాష్ట్రీయ సేవ పురష్కర్ జాతీయ ఆవార్డు 2025 కు ఎంపికైనట్లు ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్,చైర్మన్ ఆకుల రమేష్ తెలిపారు. రామకృష్ణగౌడ్ అన్ని కులాలను ఏకం చేయడంతో పాటు, ఆయన చేసిన వివిద సామాజికకార్యక్రమాలను గుర్తించడంతో పాటు,నాడుతెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గోని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కనపర్చడం, నేడు బీఆర్ఎస్ కార్మిక శాఖతరుపునకార్మికులను ఏకతాటిపైకి తేవడంతో వారిని చైతన్యం పరచడంతో పాటు,వారి హక్కుల కోసం పోరాడడం గుర్తించి ఉత్తమ జాతీయ ఆవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 30 న హైదరాబాద్ లో జరిగే జాతీయ సమావేశంలో రామకృష్ణకు ఈ ఆవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆయన పెర్కోన్నారు.మారుమూల గ్రామమైన బూర్నపల్లి గ్రామం నుండి జాతీయ స్థాయి ఆవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు రామకృష్ణగౌడ్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.



## రాష్ట్ర మున్నూరుకాపు సంఘము కార్యనిర్వాహక కార్యదర్శి గా

### జంగిలి శ్రీనివాసరావు



**గణపురం ప్రజాజ్యోతి జులై 25:**

గణపురం మండల కేంద్రానికి చెందిన జంగిలి శ్రీనివాసరావు ను రాష్ట్ర మున్నూరుకాపు సంఘము కార్యనిర్వాహ కార్యదర్శి గా రాష్ట్ర మున్నూరుకాపు సంఘము గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర(రాజసభ సభ్యులు) రాష్ట్ర అధ్యక్షులు పుట్టాం పురుషోత్తమ్ రావు నియామక పత్రం శ్రీనివాసరావు కు అందించారు పురుషోతమ్ రావు మాట్లాడుతూ సంఘానికి ఎంతో సమయం వెచ్చినించి పాటుపడే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు అందరు కులం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో మాజీ విప్ వినయభాస్కర్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### - జిల్లా ఇంఛార్జి వ్యవసాయాధికారి అజ్మీరా శ్రీనివాసరావు

**గార్ల, జూలై 25 (ప్రజా జ్యోతి):**

గార్ల మండల పరిధి లో ఉన్న పలు ఎరువుల దుకాణాలను జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు తనిఖీలు చేశారు.ఎరువులు అధిక ధరలకు అమ్మినా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకొంటామని ఎంతటి వారైనా ఉపేక్షించ బోమని జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి అజ్మీరా శ్రీనివాస్ రావు ఎరువుల డీలర్స్ ను హెచ్చరించారు. గార్ల మండలంలోని పుల్లూరు పలు విత్తన, ఎరువుల దుకాణాలను గార్ల మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు తో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ పాస్ మిషన్‌లోని స్టాక్, గ్రౌండ్ స్టాక్‌ను చూడడం జరిగింది. రిజిస్ట్రర్ బిల్ బుక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ డీలర్లు ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు ఎరువులను, విత్తనాలను అమ్మకూడదన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ తప్పనిసరిగా తీసుకురావలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా ఎరువులను సాఫీగా పంపిణీ చేయాలని డీలర్స్ ను కోరారు.ఎరువులు జిల్లా లో సరిపడా అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మోతాదు కు మించి రసాయన ఎరువులు వాడవద్దని రైతులకు సూచించారు.ఎరువులు అమ్మకం లో అక్రమాలకు పాల్పడితే సంబందించిన ఎరువుల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

**-భారీగా తరలివచ్చిన భక్తులు**

**-స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**గణపురం ప్రజాజ్యోతి జులై 25:**

శ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరే సారే, ఓడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం



అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.

# భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేద్దాం

### గణపురం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి


**గణపురం ప్రజాజ్యోతి జులై 25 :**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 27న (ఆదివారం) జిల్లా పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి నేతృత్వంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగుతుందని, ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి,బి



ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామరావు హాజరవుతారని ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు , పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గణపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి తెలిపారు.

# కోడెల రాజయ్యకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చిట్యాల ( ప్రజా జ్యోతి )జులై 25 :** మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కోడేల రాజయ్య ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డి పరామర్శించిచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీం దర్ నాయకులు పిట్ట సురేష్ బాబు, తౌటం నవీన్, బుర్ర శ్రీధర్,, పెరుమాళ్ళ రవీందర్ తాటి పెల్లి శ్రీనివాస్, గూడెపు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియాకు కొరత లేదు జిల్లావ్యవసాయ అధికారిని అంబికా సోని

**లింగాల గణపురం, జూలై, 25 (ప్రజాజ్యోతి):-** మండలంలోని బండ్లగూడ రైతు వేదికలో వివిధ పథకాల గురించి, యూరియా సరఫరా గురించి వీడియో కాన్ఫరెన్సు తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారిని అంబికా సోని, వ్యవసాయ సహాయ సంచాలకులు వసంత సుగుణ బండ్లగూడెంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదు. రైతు సోదరులందరూ కూడా ఎలాంటి వదంతులను నమ్మవద్దు. జిల్లాలో ఉన్నటువంటి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఎఫ్ పి ఓ ల ద్వారా యూరియాను రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.

అలానే యూరియా లైసెన్స్ డీలర్స్ ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా రైతులకు యూరియా బ్యాగులను ఈపాస్ మెషిన్ ద్వారా ఇవ్వాలని ఎవరైనా డీలర్స్ అవకతవకలకు పాల్పడినట్లయితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గుడికి విరాళం అందజేసిన గుడి వంశీధర్ రెడ్డి

**లింగాల గణపురం, జూలై, 25 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుందారం గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు లింగాలగణపురం మాజీ జెడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి ని హైదరాబాదులోని తన వ్యక్తిగత నివాసంలో కుందారం గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు గ్రామములో నిర్మిస్తున్న బీరప్ప గుడి పనుల వివరాల విషయమై తెలుపగా తన వంతుగా గుడి నిర్మాణానికి 50,116/- రూపాయల అందజేశారుకార్యక్రమంలో చిర్ర నరసయ్య, చిట్ట యాదగిరి, చిర్ర సంపత్, చిర్ర కుమార్, చిర్ర రాజు, చిర్ర సంపత్, చిర్ర యాకన్న, చిర్ర నరసయ్య, యాదగిరి,



చిర్రయాదగిరి, గుగ్గిళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనే ఎన్సిసి క్యాడేట్లకు శిక్షణ కార్యక్రమం

**వరంగల్ సిటీ, జూలై 25 (ప్రజాజ్యోతి):** 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి ఆర్మీ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో నగరంలోని హన్మకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో క్యాడేట్లకు 10 రోజుల కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు జరుగుతున్నట్లు క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ ఎస్ రామదురై శుక్రవారం తెలిపారు. ఇది 2026 జనవరి 26 న ఢిల్లీలో జరిగి గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ ఎన్సిసి క్యాడేట్స్ సెలక్షన్ క్యాంపని తెలిపారు. దేశంలోనే కోట్లాదిమంది ప్రజలు వీక్షించే గణతంత్ర వేడుకల్లో వరంగల్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టర్లలో అత్యున్నతమైన ప్రతిభ కనబరుస్తుందని గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేస్తున్నట్లు రామదురై తెలిపారు. ఈ క్యాంపులో డ్రిల్లు, ఫ్లాగ్ ఏరియా, కల్చరల్, బెస్ట్ క్యాడేట్ ఎంపిక జరుగుతుందని 600 మంది క్యాడే ట్స్ ఈ క్యాంపులో పాల్గొంటున్నారని అన్నారు. జులై24 నుండి ఆగస్టు2 వరకు జరిగే పది రోజుల క్యాంపులో కఠోరమైన శిక్షణ ఇవ్వడం ముఖ్యంగా గణతంత్ర వేడుకల్లో వరంగల్ గ్రూప్ సత్తాను దేశ రాజధానిలో చాటడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ క్యాంపులో ఖమ్మం 11వ బెటాలియన్, 8వ గర్ల్స్ బెటాలియన్, నాలుగవ ఎయిర్ఫోర్స్ బెటాలియన్, వన్ టెక్నికల్ సిటిఆర్ బెటాలియన్ పాల్గొంటున్నారని మరియు ఎయిర్ ఫోర్స్ వాయుసేన క్యాంపులో 150 మంది మొత్తం కలిసి 750 మంది పాల్గొంటున్నారని రామదురై తెలిపారు. ఎన్సిసి అంటే



క్రమశిక్షణతో దేశ సేవ చేయుటకు ముందుకు రావాలని, కరుడుగట్టిన దేశభక్తులను తయారు చేసేది అని, యువతకు ఒక రోల్ మోడల్ అని, మన దేశ ఆర్మీ ప్రపంచంలో శక్తివంతమైన మొదటి స్థానానికి దగ్గర్లో ఉందని ఆపరేషన్ సిందూర్ ప్రాధాన్యతను కూడా షార్ట్ ఫిలిం సెనెట్ హాల్లో వేసి అందరికీ ఆర్మీ శక్తిని ,ఆపరేషన్ సింధూర్ వీడియో ద్వారా అడ్మినిస్ట్రేటివ్ అధికారి పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా భారత ఆర్మీ శక్తిని ప్రదర్శన చేసి చూపారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ , కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఎస్ఎం,సీనియర్ జూనియర్ కమిషన్ ఆఫీసర్ సౌరస్య, ట్రైనింగ్ విభాగం ఇన్చార్జి కదం,, జె సి ఓ లు బిహెచ్ఎం , లెఫ్టినెంట్ గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్లు ,జీసిఐలు ఆఫీస్ సూపరింటెంట్ అరుణ, కుమారస్వామి, సతీష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సనాతన హిందూ సేవా సమితి వారి చేయూత




**వరంగల్ సిటీ,జూలై 25(ప్రజాజ్యోతి):** నగరంలోని మట్టేవాడ ప్రాంతం జ్యోతికాలనీకి చెందిన బోలిశెట్టి సక్కు చిన్న వయసులోనే భర్తను కోల్పోయి పిల్లల పోషణ భారంగా మారి (దివ్యాంగురాలు అయిన అమ్మాయి)ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు శుక్రవారం వారి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. ఇది వారి 91వ సేవా కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, గంగిడి ధర్మారెడ్డి, మంద యాకుబ్ రాజ్, బెలిదె రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాట పోస్టర్ ఆవిష్కరణ



**చిట్యాల(ప్రజా జ్యోతి) జూలై 25:** మండల కేంద్రంలో కవి గాయకులు దాసరపు నరేష్ రాసిన మట్టి పాట వీడియో పోస్టర్ ఆవిష్కరణ పోస్టర్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆవిష్కరణ చేశారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఎన్నో సామాజిక గీతాలను రాసి సమాజంలో ఎన్నో మార్పులను తీసుకొచ్చి పేదరికం ,కులనిర్మూలన రాజకీయం అనేక రకాల పాటలను రాసి అంచలంచెలుగా ఎదుగుతున్న దాసారపు నరేష్ మున్ముందు ఇంకెన్నో విజయాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి సమాజం సాంస్కృతిక కళారూపాల వలన మార్పు చెంది పురోగతిని సాధిస్తుందని అన్నారు. తెలంగాణ కలలకు పుట్టినిల్లు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షులు అలకొండ కుమార్ ఏవైఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ , పుల్ల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య ,మండల యూత్ నాయకులు అందుగుల రాజు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి మొగిలి, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు జన్నె యుగంధర్, నాయకులు శనిగరం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పోరాటాల వీరుడు కామ్రేడ్ కందికొండ కుమారస్వామి

## ప్రథమ వర్ధంతి సభలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట/జులై/ప్రజాజ్యోతి:** కష్టజీవుల రాజ్యం కోసం పరితపించి పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరుడైన వీరులో ఒకరు కామ్రేడ్ కందికొండ కుమారస్వామి అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈరోజు అమరజీవి కామ్రేడ్ కందికొండ కుమారస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా గీసిగొండ మండల కేంద్రంలోని ఓంకార్ నగర్ లో మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్షతన సభ జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి,డివిజన్ కార్యదర్శి మంద రవి,మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ, తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద మహిళలకు ప్రజలకు సమస్యలు పరిష్కారం కోసం పనిచేసేది కేవలం ఎర్రజెండా పట్టుకున్న కార్యకర్తలేనని అందుకు మార్పిజమే దిక్సూచి అని ఆ దిశలోనే ఓంకార్ చూపిన బాటలో ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడుగా మండల కార్యదర్శిగా కామ్రేడ్ కందికొండ కుమారస్వామి నిరంతరం పేద ప్రజల కోసం పరితపించేవాడని ఆయన కృషితోటే ఓంకార్ నగర్ కాలనీ ఏర్పడిందని ముక్కుసూటితనంతో పార్టీ నిర్మాణం కోసం నిరంతరం తుది శ్వాస విడిచే వరకు పనిచేశాడని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు కరుణాకర్, మండల కమిటీ సభ్యులు జెట్టి రాజు,ఓంకార్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు పులి చేరి సుధాకర్, శిరసాలయ్య రాజమౌళి పెండ్యాల మల్లయ్య, మహిళా కమిటీ సభ్యులు ఈక యమున జెట్టి రేణుక జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# 51 కేజీల గంజాయిని పట్టుకున్న నార్కోటిక్ పోలీసులు

**- పట్టుబడ్డ గంజాయి విలువ 25లక్షలు**

**- పోలీసులో అదుపులో ఇద్దరు వ్యక్తులు, ఒక పల్సర్ బైక్, రెండు సెల్ ఫోన్లు**

**- పరారీలో ప్రధాన నిందితుడు పండు - నార్కోటిక్ డిఎస్పి సైదులు**

**వరంగల్ సిటీ,జూలై 25(ప్రజాజ్యోతి):** విశ్వసనీయ సమాచారం మేరకు చేసిన ప్రత్యేక తనిఖీల్లో 51.81 కిలోల గంజాయి (అంచనా మార్కెట్ విలువ సుమారు రూ.25,54,050/-)ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటన పూర్తి వివరాలను శుక్రవారం నార్కోటిక్ డిఎస్పి కే సైదులు నార్కోటిక్ పోలీస్ స్టేషన్ లో వెల్లడించారు. జూలై 24 గురువారం ఉదయం వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు వరంగల్ నర్సంపేట్ రోడ్ వద్ద మాటు వేసి ఉండగా మధ్యాహ్నం సమయంలో నంబర్ ప్లేట్ లేని బ్లాక్-రెడ్ కలర్ పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు రెండు లైట్ గ్రీన్ సంచుల్లో గంజాయిని రవాణా చేస్తుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుండి ప్యాకింగ్ చేసిన 18 గంజాయి ప్యాకెట్లు వాటి బరువు 51.81 కిలోలు, నంబర్ లేని పల్సర్ బైక్, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులలో ఒకరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాడొంకరాయి గ్రామం కి చెందిన మైనర్ బాలుడు(17) కాగా, మరొకరు అదే ప్రాంతానికి చెందిన



మైలపల్లి మోహిత్(19) గా తెలిపారు. ఇద్దరూ డబ్బు ఆశతో ఒడిశా రాష్ట్రం, మల్కనగిరి జిల్లా ప్రాంతం నుండి 'పండు' ఇచ్చిన గంజాయిని వరంగల్‌కు రవాణా చేస్తుండగా పట్టుబడ్డారు. ప్రధాన సరఫరాదారు 'పండు' పరారీలో ఉన్నాడు. అతని అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ తో పాటు సిఐ రవీందర్ మరియు నార్కోటిక్ సిబ్బంది ఉన్నారు.

# వికలాంగుల పింఛన్ పెంచే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వదలం

**-వికలాంగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 25 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వికలాంగుల సన్నాహ సదస్సు వికలాంగుల జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగుల వితంతుల వృద్ధుల పింఛన్లను పెంచుతామని ఇచ్చిన మాట తప్పి 20 నెల గడుస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం వికలాంగుల పింఛన్లు పెంచక పోవడం చాలా దురదృష్టకరమని అదే కాకుండా ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాకపోవడం అంటే రెండు పార్టీలు వికలాంగులపై చిన్న చూపే ఉన్నాయని ఈ తరుణంలో వికలాంగుల కోసం ఎమ్మార్పీఎస్ పోరాడుతూనే ఉంటుందని ఆగస్టు మొదటి వారం లోపే వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000 పింఛన్ ఇవ్వాలని లేని పక్షంలో ఆగస్టు 13వ తేదీన వికలాంగులతో భారీ




బహిరంగ సభ పెట్టి నిన్ను గద్దె దింపుతామని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటావా రాజీనామా చేసి పక్కకు పోతావా అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య మరియు వికలాంగులు వృద్ధులు వితంతువులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్ కు మైనార్టీ నాయకుల సన్మానం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 25 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాపు ను మహాదేవపూర్ మండల మైనార్టీ నాయకులు శుక్రవారం శాలువాలతో సన్మానించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయా చైర్మన్ గా విద్యావంతుడైన కోట రాజబాపు నియామకం కావడం అభినందనీయమని అన్నారు. మహాదేవపూర్ ప్రాంతానికి చెందిన వారికి గ్రంథాలయ జిల్లా చైర్మన్ పదవి రావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభసూచకమని దానిలో భాగంగానే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జిల్లాలోని గ్రంథాలయాలు అభివృద్ధి చెందే విధంగా అభివృద్ధికి కోట రాజబాబు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అశ్రర్ ఖురైషి, మైనార్టీ నాయకుడు అబ్దుల్ మజీద్, సీనియర్ జర్నలిస్ట్ మిర్జా ముబీన్ అహ్మద్ బేగ్, ఓబీసీ సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షుడు పోలు మొండయ్య, పాల్గొన్నారు.

## సామాజిక ఆసుపత్రికి తనిఖీ చేసిన కలెక్టర్



**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 25:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రి డాక్టర్ శ్రీకాంత్ ను పలు విషయాలపై చర్చించారు. గదులన్నిటిని కలెక్టర్ తిరుగుతూ పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ శ్రీకాంత్ కలెక్టర్ ని సిబ్బందిని భర్తీ చేయాలని కోరారు.

## కేరళ మాజీ సీఎం వి ఎస్ అచ్యుతనందన్ కు ఘన నివాళి

**- సిపిఐ(ఎం)మండల నాయకులు కొండ ఉప్పలయ్య**

**మరిపెడ,జూలై25(ప్రజాజ్యోతి) :**కేరళ మాజీ సీఎం విఎస్ అచ్యుతనందన్ సేవలు మరవలేవని ఆయన బడుగు జీవులకు అండగా నిలిచి పోరాడిన యోధుడని సిపిఐ(ఎం)మండల నాయకులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో సిపిఐ(ఎం)గ్రామ శాఖ ఆధ్వర్యంలో వి ఎస్ అచ్యుత నందన్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ అచ్యుతనందన్ అంటే కేవలం ఒక రాజకీయ నేతనే కాదు, ముఖ్యమంత్రిగా,ప్రతిపక్ష నేతగా,పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, తుది కంట ప్రజాసేవలో అంకితమైన మహనీయుడని ఉప్పలయ్య కొనియాడారు. 150 కిలోమీటర్లు 22 గంటల వరకు ఆయన అంతిమయాత్ర తిరువనంతపురం నుండి పరావూరుకు మధ్యకొనసాగిందని బహుశా ఇన్ని గంటలు అంతిమయాత్ర జరిగిన నాయకుడు ఎవరూ లేరని ఆయన గుర్తు చేశారు. ఆయన మరణ వార్త తెలిసిన బడుగు జీవుల ప్రజలు అంతిమయాత్ర వెంట ఉంటూ కడసారి వీడ్కోలు పలికారని వివరించారు. భారతదేశంలోని కేరళ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవడానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. అక్షరాస్యతలో 98% అభివృద్ధి సాధించారంటే పేదలపై ఆ ప్రభుత్వంకు విశ్వాసం కలిగి ఉందన్నారు. అంతేగాక రాష్ట్రంలో అన్ని దేవాలయాలకు దళితులనే పూజారులుగా నియమించారని, ఆర్ఎస్ఎస్ లాంటి మత సంస్థలను బ్యాన్ చేశారని, ఈ పని ఇతర ఏ రాజకీయ పార్టీలు చేసే దమ్ము వారికి లేదన్నారు. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో కార్మిక వర్గం, నాయకులు ప్రజలు నడవాలని ఆయన కోరారు. మానవాళికి కావలసిన హక్కులన్నీ పొందాలంటే ఎర్రజెండా నాయకత్వంలో జరిగే ప్రజా ఉద్యమాలే వేగుచుక్కలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిన్న లచ్చయ్య,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, కామెండ్ల వెంకన్న,కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంభానికి పరామర్శ

**మహాముత్తారం,జూలై 25. ప్రజాజ్యోతి:** మండలంలోని స్తంభంపల్లి (పి.పి) గ్రామంలో సూడిధి పూల ఇటివల మరణించగ వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్ మండల నాయకులు తదితరులు ఉన్నారు.



# జడ్పిటిసి,ఎంపీటీసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**- బిజెపి పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ**

**వాజేడు, జులై 25, (ప్రజాజ్యోతి):** బిజెపి పార్టీ వాజేడు మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు అధ్యక్షతన త్వరలో జరిగే జడ్పిటిసి, ఎంపీటీసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని చెరుకూరులో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బిజెపి పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, బిజెపి పార్టీ వాజేడు మండల జడ్పిటిసి, ఎంపీటీసి ఎన్నికల ఇంచార్జ్(ప్రభారి) దంతులూరి రామచంద్ర రావు లు పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా కుంజ ధర్మ మాట్లాడుతూ వాజేడు మండలంలో ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు జడ్పిటిసి, ఎంపీటీసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి బిజెపి పార్టీ అమలు చేస్తున్న పథకాల గురించి కార్యకర్తలకు వివరించి ప్రజలకు తెలుపాలని కోరారు. రానున్న ఎన్నికల్లో



బూత్ లెవల్ అధ్యక్షులు, శక్తి కేంద్ర అధ్యక్షులందరూ సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతారామరాజు, సొసైటీ డైరెక్టర్ కుర్సం క్రిష్ణమూర్తి, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ సంద్ర సోమరాజు, కుర్సం సాయిబాబు, లొటపెటల నాగరాజు, లొడిగె ఆంజనేయులు, యాలం రాజేష్, యాలం సుబ్బయ్య, వాసం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ జులై 25(ప్రజా జ్యోతి):** మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయం తో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయం తో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువతలో చైతన్యం తేవాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి




వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు.ఈ సమీక్షలో జెడ్పి సీఈవో రామిరెడ్డి, డిఇఓ జ్ఞానేశ్వర్, డి డబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివసాయి స్టోన్ క్రషర్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం

**-సీజన్లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**




**రఘునాథపల్లి, జులై 25( ప్రజాజ్యోతి):** ప్రస్తుత వర్షాకాల సీజన్లో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్, పత్తేషాపూర్ గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ వద్దా శివసాయి స్టోన్ క్రషర్(ఇబ్రహీంపూర్) సౌజన్యంతో ఉచిత మెగా వైద్య పరీక్షలు, పరికరాల వితరణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి పరికరాలను ఉచితంగా అందించారు. ఈవైద్యశిబిరంలో జాతీయ శ్రవణ. భాషణ దివ్యాంగుల సంస్థ సికింద్రాబాద్, భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సికింద్రాబాద్, సుప్రజ హాస్పిటల్ నాగోల్ సౌజన్యంతో జనరల్ చెకప్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని అవసరమైన వారికి చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, మెద పట్టీలు, నడుము బెల్టులు, మోకాళ్ల బెల్టులు, చేతికర్రలు ఉచితంగా అందించారు. ఈసందర్భంగా వైద్యశిబిరం నిర్వహించిన శివసాయి స్టోన్ క్రషర్ యజమాని జెట్ట మహేశ్వర్లు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న మండలానికి కేటీఆర్



**ప్రజాజ్యోతి -మొగుళ్లపల్లి (జులై 25):** ఈ నెల 27 న మండలంలోని ఇస్సి పేట గ్రామానికి మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ఇస్సిపేట గ్రామానికి చెందిన చిట్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ తండ్రి కీర్తి శేషులు మాజీ సర్పంచ్ కొడారి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా రానున్నట్లు మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి తెలిపారు.శుక్రవారం ఇస్సిపేట గ్రామంలో కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం మండలకేంద్రంలోని లక్ష్మి సాయి గార్డెన్స్ లో మండల ముఖ్య నాయకులతో కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు, కార్యకర్తల సమీకరణ పై సమీక్షాసమావేశం నిర్వహించారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు,మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య,ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ లు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, పెంతల రాజేందర్ రెడ్డి,నాయకులు నరహరి వెంకట్ రెడ్డి, బెల్లంకొండ శ్యాం సుందర్ రెడ్డి,అరెల్లి రమేష్, రహీం, లడె మహేందర్, గడ్డం రాజు, బాల్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

**- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ద్వంద నీతి సరికాదు**

**- ఢిల్లీ తెలంగాణ భవన్లో మీడియాతో మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ సిటీ, జూలై 25(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ మోసం చేస్తే తాము ఊరుకునేది లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ మంత్రిగా, బీసీ బిడ్డగా ఈ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కపట నాటకం అవలంభిస్తే తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిస్తే బీజేపీ దాన్ని ఆపిందని ఇది సహేతుకం కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు. అయితే, దాన్ని ఒప్పుకుంటారా? లేదో రాష్ట్ర ప్రజలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయకుడైనా ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివరించారు. సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. గురువారం దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ ఖర్గే ,రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తు చేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక, బీఆర్ఎస్ బీసీ కులగణనలో అసలే పాల్గొనలేదని వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాలని సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆ రెండు పార్టీల నేతలకు సూచించారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి



**భీమదేవరపల్లి, జూలై 25 (ప్రజా జ్యోతి):** గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ తొందరగా పూర్తి చేసి భీమదేవరపల్లి మండలం రైతాంగానికికి సాగునీరు అందించాలనీ మండల సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని వంగర గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి బలాన్ని పెంచుకుంటాం అన్నారు. రాజీవ్ యువ వికాసం అర్హులైన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసి ఆదుకోవాలి కోరారు. సిపిఐ భీమదేవరపల్లి మండలం ముఖ్యుల సమావేశం కవ్వంపల్లి కిషన్ అధ్యక్షతన వంగరలో జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి. కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కు భూసేకర న తొందరగా చేసి మండల రైతందానికి సాగునీరు అందించాలని గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగినది... కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులను దృష్టిలో పెట్టుకొని.. భూసేకరణ చేసి డబ్బులు అందించి సాగు నీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రభుత్వం డిమాండ్ చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఎక్కువ గ్రామాలలో.. తమ అభ్యర్థులను నిలిపి గెలిపించుటకు కృషి చేస్తామని స్థానిక ప్రజలు ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.42 శాతం బీసీలకు బీసీ రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం అభినంద నియమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తొందరగా పార్లమెంట్లో 9వ షెడ్యూల్లో చేర్చిఅనుమతి ఇచ్చి తమిళనాడు ప్రభుత్వం వలె తెలంగాణ రాష్ట్రానికి కూడా అనుమతి ఇవ్వాలని బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూరాజీవ్ యువ వికాస కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలకు డబ్బులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.జాతీయ గ్రామీణ ఉపాధం చట్టం నకు కేంద్ర ప్రభుత్వం ప్రతి బడ్జెట్లో నిధులు తక్కువ కేటాయించి పేదలను మరింత పేదలుగా దిగజార్చి వారి జీవన విధానంపై పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని రైతులు వ్యవసాయ సబ్సిడీలు ఎత్తివేసి రైతంగంపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ. వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించేది పోయి తక్కువ కేటాయించడం వల్ల పేదరికం మరింత పేదలుగా పెరుగుతున్నారని. కేంద్ర ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా భారత దేశఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానంలో కొనసాగుతుందని తెలపడం సిగ్గుచేటని దేశంలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా దేశవ్యాప్తంగా లెక్కలు తెలియజేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం గమనించాలని ఆదరి శ్రీనివాస్ కోరారు .ఈ సమావేశంలో తెలంగాణ.మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్, నాయకులు టేకుమట్ల కుమారస్వామి, శ్రీనివాస్, సుంచు కుమార్, తరిగోప్పల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# శరణు శరణు శివయ్య.- శ్రావణమాసం కాళేశ్వర క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం..!

**= త్రివేణి సంఘమంలో పుణ్య స్థానాలు..! = శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి విశిష్ట పూజలు..!**

**= మహిమాన్వితం శ్రీ కాళేశ్వర క్షేత్రం..!**











**కాళేశ్వరం, ప్రజా జ్యోతి న్యూస్, జులై 25:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర క్షేత్రం లోని ఒకే పానపట్టంపై రెండు శివలింగాలుగా ప్రసిద్ధిగాంచిన మహా పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి పుణ్యక్షేత్రం నిత్యం భక్తుల తాకిడి ఈ క్షేత్రంలో ఉంటు. ఈ శ్రావణమాసం తొలి రోజు కావడంతో మరింత భక్తుల తాకిడి ఎక్కువైయింది ఈ శ్రావణ మాసం శివునికి మహా ప్రీతికరం కాబట్టి భక్తులు ముఖ్యంగా అభిషేకాలు.మహన్యాసాలు. రుద్రాభిషేకాలు. లక్ష పత్రి పూజలు. యజ్ఞలు నిర్వహిస్తారు.ఈ క్షేత్రానికి తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తిస్ ఘడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి భారీగా భక్తులు తరలివస్తూ ముందుగా పుష్కర ఘాటు వద్ద గోదావరి నది పుణ్య స్థానాలను ఆచరించి నది తీరంలో భక్తులు దీపారాధన. పాలకాయలు మొక్కులు చెలించుకొని శ్రీ కాళేశ్వరా ముక్తీశ్వర స్వామి సన్నిధికి చేరుకొని అభిషేకాలు నిర్వహించుకున్న అనంతరం భక్తులు శ్రీ సుభానంద దేవి శ్రీ సరస్వతి దేవి దర్శించుకుని కుంకుమార్చనలు నిర్వహించుకుంటారు స్వామివారికి ప్రసాదలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అవుతారు. **త్రివేణి సంఘమంలో పుణ్య స్థానాలు..!** శ్రీ కాళేశ్వర క్షేత్రంలోని మహా విశిష్టతలో మరొకటి గోదావరి సరస్వతి ప్రాణహిత ఈ త్రివేణి సంఘమం అతి పవిత్రమైన పుణ్య నది ఈ నది లో పుణ్య స్థానం ఆచరించిన భక్తులకు సమస్త పాపాల నుండి విముక్తి ఉంటుందని భక్తుల నమ్మకం, వివిధ రాష్ట్రాల నుండి భక్తులు శ్రీ కాళేశ్వరం క్షేత్రానికి విచ్చేసి ముందుగా పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది లో పుణ్య స్థానాలు. దంప స్థానలు. స్థాన సంకల్పాలు . దీపారాధనలు. సామూహిక. గోదావరి నది పూజలు. ముత్తైద స్త్రీలు వాయినాలు. పండితులకు దశ దానాలు చేసి వారి ఆశీస్సులు తీసుకుంటారు. అలాగే భక్తులు వారి పిత్రుల శ్రాద్ధ పిండ ప్రదానాలు కూడా నిర్వహిస్తారు. **శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి విశిష్ట పూజలు..!** ఈ శ్రావణమాసం మహాశివునికి విశిష్టమైన మాసం కావున శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి క్షేత్రంలో లక్ష పత్రి పూజలు విశిష్టంగా నిర్వహిస్తారు. భక్తులు ముందుగా శ్రీ కాళేశ్వర దేవస్థానంలో అడ్వాన్సుగా ముందే బుక్ చేసుకోవాలి ఈ పూజకు 8,000 రూపాయలు. ఒకరోజు 5 పూజలు. సుమారు 12 మంది అర్చకులతో రాత్రి 07:00 నుండి 10:00 వరకు నిర్వహించబడును 6303761693, 9676705067 **మహిమాన్వితం శ్రీ కాళేశ్వర క్షేత్రం..! ( ప్రణీంద్ర శర్మ ఉప ప్రధాన అర్చకలు ):** ఈ శ్రావణమాసం మహా విశిష్టమైనది శుక్రవారం. సోమవారం. మంగళవారం మహా విశిష్టమైన రోజులు మహిళలు అమ్మవారిని నిత్యం పూజించిన సేవించిన మహా ఫలితాలు సిద్ధిస్తాయి. ఈ కాళేశ్వరా క్షేత్రం లో శ్రావణమాసం పుణ్య స్థానాలను ఆచరించి శ్రీ కాళేశ్వరా ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని అనుబంధ ఆలయమైన శ్రీ శుభానంద శ్రీ సరస్వతి ఆలయ%శీ%లో కుంకుమార్చనలో పాల్గొన్న అమ్మవారిని దర్శించుకుంన్నా కోటి జన్మల పుణ్యం. అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి.

# పోలీసులంటే గౌరవం పెంచాలి

**వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 25, (ప్రజా జ్యోతి):** ప్రజలకు నిజాయితీతో సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి. నర్సయ్య, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. శర్మ, సాంబయ్యలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

# పంది పంపు వాగు బ్రిడ్జి క్రింద చెత్త,కట్టెలు తొలగింపు

**-తహశీల్దార్ నాగరాజు.**



**బయ్యారం,జులై 25.** ప్రజా జ్యోతి:మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గత మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పంది పంపుల వాగు,మసివాగులు ప్రమాద సూచికను దాటి ప్రవహిస్తూ ఉన్నాయి.పంది పంపుల వాగు అల్లిగూడెం వద్ద బ్రిడ్జి క్రింద చెత్తా చెదారం నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండటంతో వరద నీరు సమీప ప్రాంతం మొత్తం పోటెత్తి నీరు బ్రిడ్జి పై నుండి వెళ్ళుటను గమనించిన తాహశీల్దార్ నాగరాజు శుక్రవారం సంఘటన ప్రాంతాన్ని సందర్శించి జెసిబి యంత్ర సహాయంతో అడ్డుగా ఉన్న వాటిని తీసివేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తున్నాయని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రావద్దని, చేపల వేటకు వాగుల వెంట వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని,విద్యుత్ స్తంబాల వద్ద తీగలను తాకవద్దని ప్రజలను కోరారు.

# చంద్రుపల్లి వాగుని పరిశీలించిన డి.పి.ఓ.



**కాళేశ్వరం - ప్రజా జ్యోతి న్యూస్- జూలై 25:** భారీ వర్షాలకు మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి వాగు ఉప్పొంగి ఇటీవల రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం విధితమే.ఈ సందర్భంగా శుక్రవారం చంద్రుపల్లి వాగుని డి పి ఓ వీరభద్రయ్య సందర్శించి పరిశీలించారు.వాగు ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు వాహనదారులు దాటే ప్రయాణం చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, కార్యదర్శి సురేష్, కరోబార్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**సీఐ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి.**

**రఘునాథపల్లి, జులై 25( ప్రజాజ్యోతి):** రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటికి రాకూడదని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్ సూచించారు. శుక్రవారం వారు



వాగుల్లో, డాంలు, వంతెనలు, విద్యుత్ స్తంభానికి,విద్యుత్తు పరిసరాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కొరరు, యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.చెట్ల కింద ఉండరాదు అని. రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో సాయం కొరకు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఉప్పొంగుతున్న గోదావరి ఉపనది “ప్రాణహిత”



**కాళేశ్వరం- ప్రజాజ్యోతి న్యూస్ - జులై 25:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర పుణ్యక్షేత్రంలోని పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది క్రమక్రమంగా పెరుగుతూ ఉంది. తెలంగాణ సరిహద్దులో ను మహారాష్ట్ర లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనది అయిన ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుంది సుమారు 8.400 మీటర్ల ఎత్తు నుండి గోదావరి ప్రవహిస్తుంది పుష్క ఘాటు వద్ద పుణ్య స్థానానికి వచ్చిన భక్తులకు గోదావరి ప్రవాహం ఎక్కువ ఉందని మెట్ల మీదే కూర్చొని స్థానాలు ఆచరించాలని పోలీస్ అధికారులు తెలియ చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద అధికారు లు సుమారు 85 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువ కు వదిలేస్తున్నారు.

## పేకాట రాయళ్ల అరెస్ట్,



**శాయంపేట జులై 25 ప్రజా జ్యోతి :** పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బందితో శాయంపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గట్ల జైపాల్ రెడ్డి ఇంటి లోపల పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా శాయంపేట గ్రామానికి చెందిన చింతల భాస్కర్, ఎండి సాదిక్, ధైనంపల్లి సుమన్, కూతాటి రీనాకర్, ధైన%శీ%పల్లి సుమన్,ఎద్దే రవీందర్, ఆరేపల్లి గ్రామానికి చెందిన రాయరకుల సుమన్, పత్తిపాక గ్రామానికి చెందిన భోగం సాంబరాజు, పిట్టల వికాస్, తీన్ పత్త ఆడుతూ కనిపించడంతో వారిని పట్టుకొనుటకు ప్రయత్నించగా అందులో చింతల భాస్కర్, భోగం సాంబరాజు,ఎండి సాదిక్, దొరకగా మిగతా ఆరుగురు తప్పించుకొని పారిపోయారని తెలిపారు. వీరి నుండి 52 పేక ముక్కలు మూడు సెల్ ఫోన్లు 8660 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని 9 మంది పైన మరియు ఇంటి యజమాని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పట్టినట్లు ఎస్సై తెలిపారు.

# మునక మాకు మున్నేరు జలాలు మీకా

**-మున్నేరు జలాలు పాలేరుకు తరలింపు ఖమ్మం జిల్లా మంత్రుల జలదోపిడీకి పరాకాష్ట.**

**-సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య.**

**బయ్యారం,జులై 25. ప్రజా జ్యోతి:** -ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాల అనేక వాగుల,ఉపనదుల సమాహారం మున్నేరు.పాకాల ఏరుకు వట్టేరు,బయ్యారం అలిగేరు కలిసి మున్నేరుగా మారిన చోట ముల్కనూరు సమీపంలో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గార్ల,కామేపల్లి, కారేపల్లి ఖమ్మం రూరల్,అర్బన్ మండలాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డోర్నకల్ మండలానికి సాగునీటితో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరుతాయి.35 రెవిన్యూ గ్రామాల ప్రజలు గత ఐదు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టు కోసం కలలు కంటున్నారు. ప్రారంభంలో చంద్రగిరి ప్రాజెక్టుగా,తర్వాత రెండేర్ల గడ్డ ప్రాజెక్టుగా,చివరకు మున్నేరు ప్రాజెక్టుగా పిలవబడుతున్న ఈ ప్రాజెక్టు అనేక దశాబ్దాల పాటు సర్వేల పేరుతో కాలయాపనకు గురైంది.చిట్ట చివరకు 2009 జూన్ 24వ తేదీన నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో నెం:1076 ద్వారా131.67 కోట్లు ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు.ఆరు మండలాల పరిధిలో 30,406 ఎకరాలకు సాగునీరు అందించటంతో పాటు బయ్యారం రక్షణ స్టీల్స్ కు అవసరమైన నీటిని కూడా సరఫరా చేసే లక్ష్యంతో ప్రతిపాదించబడిన ఈ ప్రాజెక్టు నిర్మాణమైతే తమ కల నెరవేరుతుందని ప్రజలు ఆశించారు.కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంతో ఈ ప్రాజెక్టు మూలన పడింది. అటు తర్వాత ఈ ప్రాజెక్టు కోసం రిప్రజెంటేషన్లు, ఆందోళనలు కొనసాగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై చేపట్టిన రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల క్రింద మున్నేరు ప్రతిపాదిత మేజర్ ఆయకట్టు సాగులోకి వస్తుందని,అందువలన ఈ ప్రాజెక్టుకు అంత ప్రాధాన్యత లేదని పక్కన పెట్టేశారని, రాజీవ్ సాగర్,ఇందిరా సాగర్ పనులు నడుస్తున్న క్రమంలో తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడి,తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టులను నిలిపివేసింది. ఇందిరా సాగర్,రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రీడిజైన్ చేసి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రూపొందించింది. 2016 ఫిబ్రవరి 16వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ టేకులపల్లి మండలం రోళ్ళపాడు చెరువులో సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూపకల్పన చేయబడిందని ఆ సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు.ఆనాడు విడుదల చేసిన డిపిఆర్ నివేదికలో ఫస్ట్ ఫేజ్ లోనే రోళ్ళపాడు,బయ్యారం,గార్ల చెరువులకు నీళ్లు అందిస్తామని పేర్కొన్నారు.కాని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా 34 నెలల్లో పూర్తి చేస్తామన్న ప్రాజెక్టు10సంవత్సరాలుగా సాగుతూనే వుందనీ 14వేల కోట్ల అంచనా వ్యయం 20వేల కోట్లకు చేరి అందులో 10వేల కోట్లకు పైగా ఖర్చు అయినా కొత్తగా ఒక్క ఎకరానికి కూడా నీళ్ళివ్వలేదు.ప్రాజెక్టు లక్ష్యాన్ని నీరుగార్చి సీతారామ ప్రాజెక్టును కృష్ణా నది ఆయకట్టు స్థిరీకరణ ప్రాజెక్టుగా మార్చి వేశారు.ముఖ్యమంత్రి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు,బయ్యారం,గార్ల చెరువులను డిజైన్ నుండి తొలగించి మొదటి ఫేజ్ పనులను పక్కనబెట్టి రెండవ ఫేజ్ పనులైన కృష్ణా ఆయకట్టు స్థిరీకరణ పనులను చేపట్టి పూర్తి చేసే దశకు చేరుకొన్నారు.దీని వలన భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ రైతాంగానికి తీరని అన్యాయం జరిగిందనీ,దీనితో అటు మున్నేరు ప్రాజెక్టు రాక ఇటు సీతారామ ద్వారా నీరు వస్తాయనుకొన్న గోదావరి జలాలు చేజారిపోయిన స్థితిలో ప్రతిపాదిత మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు రైతులు నిరాశలోకి కూరుకుపోయారు. ఈ స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హఠాత్తుగా మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 17-5-2025న 162.54 కోట్లు కేటాయిస్తూ జీవో నెంబర్ 98 విడుదల చేసింది.ఇందులో ఆంతర్యం ఏమిటంటే మున్నేరు ప్రాజెక్టు నీళ్లు



సరాసరి పాలేరు జలాశయానికి పంపించడం కోసం మాత్రమే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించడం.మున్నేరు నుండి వృధాగా సముద్రంలో కలుస్తున్న పది టీఎంసీల నీటిని గ్రావిటీ కాల్వల ద్వారా సీతారామ ప్రాజెక్టు పాలేరు లింకు కెనాల్ కు అనుసంధానం చేసి 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరపబోతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ఈ ప్రాంత ప్రజల ఆశలపై నీళ్లు చల్లి,ఈ ప్రాంత భూములకు మున్నేరు నీరు చుక్క కూడా ఇవ్వకుండా, ఏనాడూ కనీస పరిశీలనలో లేని పాలేరుకు తీసుకుపోవటం విస్మయాన్ని కలిగిస్తుంది.పరివాహక ప్రాంత సమీప మండలాల అవసరాల కోసం ఐదు దశాబ్దాలుగా నలుగుతున్న ప్రాజెక్టు మున్నేరు ఇప్పటి వరకు జరిగిన ప్రతిపాదనలు, సర్వేలన్నీ ఈ ప్రాంత సాగునీటి అవసరాల కోసం జరిగినవే.ఇప్పటివరకు వున్న ప్రతిపాదనల ప్రకారం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేపడితే సీతారామ ప్రాజెక్టు కింద దగా పడిన ఆరు మండలాలకు సాగునీరు అందించవచ్చు.అలాగే ప్రాజెక్టు నుండి తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ద్వారా ఆరు కిలోమీటర్ల దూరంలో వున్న బయ్యారం చెరువుకు నీళ్ళిస్తే ఆ చెరువు ద్వారా గార్ల చెరువుతో పాటు15 చిన్న చెరువులు,కుంటలకు నీళ్లు ఇవ్వవచ్చు.వందేళ్ల చరిత్ర కలిగిన పాలేరు చెరువు ఇప్పటికే నాగార్జునసాగర్ ద్వారా కృష్ణా జలాలతో అనుసంధానించబడి రిజర్వాయర్ గా మారింది.దాని క్రింద గల ఆయకట్టు స్థిరీకరణ కోసం ఆదివాసీ ప్రాంతానికి అన్యాయం చేస్తూ కృష్ణా బేసిన్ లో ఉన్న పాలేరుకు గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా తీసుకెళ్తున్నారు.ఇప్పుడు అదనంగా మున్నేరు నీళ్ళను కూడా తరలించుకుపోవటం ఖమ్మం జిల్లా మంత్రుల జలదోపిడీకి పరాకాష్ట. తెలుగుదేశం,బిఆర్ఎస్ ప్రభుత్వాలలో క్యాబినెట్ మంత్రిగా పనిచేసి,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా కొనసాగుతున్న తుమ్మల నాగేశ్వరరావు గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టుకు మళ్ళించి తన జన్మధన్యమైందని ప్రకటించుకొంటున్నాడు.రాష్ట్ర క్యాబినెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవసరం లేకపోయినా,ఎవరూ అడగకపోయినా తన పాలేరు నియోజకవర్గ ప్రజల మెప్పు కోసం,జిల్లాలో తనదైన ముద్ర కోసం మున్నేరు జలాలను పాలేరుకు తరలించటానికి పూనుకొన్నాడు. కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడ బెరికిన చందంగా ఇరువురు మంత్రులు గోదావరి జలాలను ఏజెన్సీ ప్రాంతానికి రాకుండా చేయడమే కాక ఈ ప్రాంత అవసరాలు తీర్చాల్సిన మున్నేరు జలాలను కూడా వారి ప్రాంతాలకు తీసుకెళ్లడం పక్షపాతమే కాక అధికార దుర్వినియోగం కూడా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీళ్లు, నిధులు, నియామకాలలో అన్యాయం జరుగుతుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ముందుకు వచ్చింది. ఇప్పుడు స్వరాష్ట్రంలో అధికారంలో ఉన్న వాళ్లు తమ ప్రాంత అభివృద్ధి కోసం వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాల ప్రజల నోట్లో మట్టి కొడుతూ నీళ్లన్నీటిని తరలించకపోతున్నారు.ఇది క్షమించరాని నేరం.తలాపున ఉన్న నీటిని తమ సాగునీటి అవసరాలకు వాడుకోవడం ఆ ప్రాంత ప్రజల హక్కు. మున్నేరు జలాలు ముమ్మాటికి పరివాహక,పరిసర ప్రాంతాల ప్రజలవే.వారి అవసరాలు తీరిన తర్వాతనే మిగతా ప్రాంతాలకు వినియోగించుకోవాలి. మున్నేరు జలాల అక్రమ తరలింపుకు వ్యతిరేకంగా ఐక్య ఆందోళనకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ‘మున్నేరు జల రక్షణ కమిటీ’గా ఏర్పడి ఆందోళనకు సిద్ధమవు తున్నాయి.ప్రజలు, ప్రజాస్వామికవాదులు వీరి న్యాయమైన పోరాటానికి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య అన్నారు.

# నేడు కిట్స్‌లో ఆలుమ్ని మీట్

**ప్రపంచ వ్యాప్తంగా పూర్వ విద్యార్థుల సమాహారం**

**హసన్‌పర్తి, జులై-25(ప్రజాజ్యోతి):** వరంగల్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నేడు ఆలుమ్మై మీట్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి వెల్లడించారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా, 2000 బ్యాచ్ 'రీయూనియన్'గా ఈ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, నిపుణులుగా రాణిస్తున్న పూర్వ విద్యార్థులు, కిట్స్‌వా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు హాజరుకానున్నారు. ముఖ్య అతిథులుగా కిట్స్‌వా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు సి. శ్రీధర్ రెడ్డి, కళాశాల చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత్ రావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అడిషనల్ సెక్రటరీ వి. సతీష్ కుమార్ హాజరయ్యే అవకాశముందని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ఆలుమ్మై అఫైర్స్, ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ యం. శ్రీకాంత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓ. ఆంజనేయులు, పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, బోధన సిబ్బంది, అధ్యాపకులు ఈ సమావేశంలో పాల్గొంటారని చెప్పారు.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష

**హసన్‌పర్తి,జులై-25(ప్రజాజ్యోతి):** తాగిన మైకంలో వాహనం నడిపిన



వ్యక్తికి కోర్టు ఐదు రోజుల జైలు శిక్ష విధించింది. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన తిమ్మాపూర్ మండలం నల్గొండ గ్రామానికి చెందిన కోనేటి అంజిబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హనుమకొండ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా మేజిస్ట్రేట్ వేణుగోపాల్ ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. శిక్ష అమలులో భాగంగా అంజిబాబును పరకాల సబ్ జైలుకు తరలించినట్లు సీఐ చేరాలు తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల తనిఖీ

**ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 25 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్ర%శీ% లోని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిగా మహదేవపూర్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ ను జిల్లా కలెక్టరు రాహూల్ శర్మ నియమించారు. అనంతరం ప్రత్యేక అధికారిగా డిటి కృష్ణ కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించి బాలికలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. పాఠశాల చుట్టూ పరహరి గోడ తక్షణమే నిర్మాణం చేయాలని తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించడం జరిగిందని అన్నారు. కస్తూర్బా గాంధీ పిల్లలపై వారికి అందాల్సిన పౌష్టిక ఆహారంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని చదువు విషయంలో ప్రత్యేక కార్యచరణ తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు.



# చోరీకి గురైన సెల్‌ఫోన్లు ట్రేస్ చేసి బాధితులకు అప్పగింపు

**-హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ వి. చేరాలు**

**హసన్‌పర్తి, జులై-25(ప్రజాజ్యోతి):** చోరీకి గురైన మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ (సీఈఐఆర్ %-% సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సాయంతో గుర్తించి మళ్లీ బాధితులకు అప్పగించారు. గురువారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్ వి. చేరాలు పర్యవేక్షణలో ఎస్ఐ లు దేవేందర్, గోవర్ధన్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఐడీ పార్టీ కానిస్టేబుల్ వి. క్రాంతి కుమార్, సీఈఐఆర్ ఆపరేటర్ ఎం. సోమన్నల సహకారంతో తెట్టె పవన్ కల్యాణ్, కొమ్ముల అంజి, అకునూరి రాజు ల మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి వారికి అప్పగించారు. బాధితులు ఈ సందర్భంగా పోలీసుల



చర్యపై ఆనందం వ్యక్తం చేశారు.

# కొట్టుకుపోయిన మోరంచ వాగు

**- బారికేడ్లు ఏర్పాటుచేసి దారి మళ్లించిన పోలీసులు**

**- కొట్టుకుపోయిన ప్రదేశాన్ని సందర్శించిన సిఐ సురేష్,ఎస్సై చల్ల రాజు**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వెల్తుర్లపల్లి కొండాపూర్ గుర్రంపేట దారిలో ఉన్న మోరంచవాగు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా వరద ప్రవహిస్తుండడంతో కొట్టుకు పోయింది. కాగా శుక్రవారం ములుగు సిఐ దారం సురేష్,వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెగిపోయిన మోరంచవాగు ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వెల్తుర్లపల్లి మోరంచవాగు నిన్న మొన్న ప్రవహించిన వరద నీటికి తెగిపోవడం జరిగిందని, ఆటుగా వెళ్తున్నటువంటి ప్రయాణికులందరిని అటు వెళ్లకుండా అక్కడ బారికేడ్లు ఏర్పాటుచేసి దారి మళ్ళించడం జరిగింది. అదేవిధంగా మోరంచవాగు మీదుగా కొండాపూర్ గుర్రంపేట వైపు వెళ్లే ప్రయాణికులను ఘన్ పూర్ మీదుగా వెళ్ళవల్సిందిగా



సూచించడం జరిగింది. వరద నీటిలో చేపల వేటకు వెళ్లేటువంటి మత్స్యకారుల అందరినీ హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఎవరు కూడా చాపలు వేటకు వెళ్ళవద్దని చెప్పి అక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# వెంకటాపూర్ గ్రామంలో పర్యటించిన డిపిఓ ఎంపిడిఓ





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు, వెంకటాపూర్ ఎంపిడిఓ రాజు,వెంకటాపూర్ ఎంపిఓ శ్రీనివాస్ శుక్రవారం గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పారిశుధ్య పనుల పర్యవేక్షణ,ఆరోగ్యశాఖ వారి పనితీరుపై హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాలలో పర్యటించడం జరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బందికి,ఆరోగ్యశాఖ గ్రామ స్థాయి అధికారులకు, అంగన్వాడి టీచర్లకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

# పంచకూట శివాలయంలో శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం

**ఆత్మకూరు, జులై 25 (ప్రజాజ్యోతి ):** ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల శ్రీ శ్రీ పార్వతి సమేత మహాదేవ స్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేదమంత్రాలు మధ్య శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాదేవస్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్వతి అమ్మవారికి ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వచ్చునూరు శరత్ శర్మ , శ్రావణ్ శర్మలు మాట్లాడుతూ.. శ్రావణమాసం అంతా కూడా ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ప్రతి సోమవారము స్వామి వారికి ప్రత్యేక



రుద్రాభిషేకాలు, శుక్రవారం అమ్మవారికి ఓడి బియ్యం పోయడం, తదితర విశేష పూజలు, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నామని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# జేఎన్ఎస్ స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూలై 25, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియాన్ని ఆమె కలియతిరిగారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డివైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటగా అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. అనంతరం బాలబాలికల హాస్టల్ గదులను తనిఖీ చేశారు. అలాగే స్టేడియంలోని మెస్ హాస్టల్ ను, గ్యాలరీలను పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడా వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే హనుమకొండ జేఎన్ఎస్ లో త్వరలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యాలు ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలి, డీఈవో వాసంతి



**శాయంపేట జూలై 25 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని డిఇఓ వాసంతి అన్నారు. శుక్రవారం మండలంలోని పత్తిపాక ప్రభుత్వ పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీఈఓ పాల్గొని మాట్లాడారు. గుణాత్మక విద్య బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష గుణాత్మక విద్య కోఆర్డినేటర్ డాక్టర్ బి మన్మోహన్, ఎంఈఓ భిక్షపతి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అనిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్ పి లు అంజని, నారాయణ, అశోక్, మనోజ్, సురేందర్ మరియు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తుది దశకి చేరుకున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

### జనగామ పట్టణానికి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 25 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణానికి స్పెషల్ అట్రాక్షన్ గా ఉండే బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు పూర్తి కావచ్చాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం, పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, తుది దశ కి చేరుకున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, ఈ మేరకు బతుకమ్మ కుంటను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను సివిల్ వర్క్స్ వారం లోగ పూర్తి చేసి,15 రోజుల్లోగా బతుకమ్మ కుంట ప్రారంభించేలా పనులు జరగాలన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేయనున్న ఆట వస్తువుల పరికరాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు, వాకింగ్ ఏరియా, లైటింగ్, రైలింగ్, ఫెన్సింగ్, ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంటని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల,జూలై 25, (ప్రజాజ్యోతి):** జగిత్యాల మండలంలోని కల్లెడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా, బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు. అనంతరం పాఠశాల కిచెన్ ను పరిశీలించి, వంటగదిలో శుభ్రత, ఆహార నాణ్యతపై దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాము, ఎంఈఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారీ పడి గుర్తుతెలియని వ్యక్తికి గాయాలు



**హసన్ పర్తి, జూలై -25(ప్రజాజ్యోతి):** కాజీపేట దిశగా హసన్ పర్తి మండలం జయగిరి రైల్వే గేట్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి రైలు నుండి పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని హసన్ పర్తి 108 అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ ప్రకాష్, పైలెట్ గురునాథ్ లు గాయపడిన వ్యక్తికి ఘటనా స్థలంలోనే ప్రథమ చికిత్స చేసి, ఘటనా స్థలం నుండి అంబులెన్స్ వరకు ఇతరుల సహాయంతో క్షతగాత్రున్ని స్ట్రెక్చర్ పై మోసుకెళ్లి ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొజ్జం రమేష్.



**పరకాల, జూలై 25, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా బొజ్జం రమేష్ పటేల్ నియామకం. శుక్రవారం వేములవాడలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ , మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నియామక పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా బొజ్జాం రమేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు, మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయపర్తి కాంప్లెక్స్ ను సందర్శించిన డీఈఓ



**పరకాల, జూలై 25, (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను మెరుగు పరచడానికి నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి సమావేశాన్ని హనుమకొండ డిఇఓ వాసంతి సందర్శించారు. నడికుడ మండలం రాయపర్తి పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశంతో మొదటి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశము కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని హన్మకొండ డిఈఓ వాసంతి సందర్శించి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రంథాలయాల యొక్క ఆవశ్యకతల గురించి, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి, లెర్నింగ్ అవుట్ కమ్స్ గురించి, బోధనాభ్యాసన సామగ్రాల గురించి, పాఠశాలలో నిర్వహించవలసిన రికార్డ్స్ గురించి, ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం సందర్శించి తాను స్వయంగా మధ్యాహ్న భోజన నిర్వాహకురాలతో మాట్లాడి కూర రుచి చూసి సంతృప్తి వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, ఏ ఎం ఓ బండారి మన్మోహన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల్ స్వామి, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

